క్లుప్తంగా

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం



కోవూరు : ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరమని, అప్పుడే ఉన్నతంగా రాణిస్తారని ఎంఈఓ చెంచులక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కోవూరు ఇనమడుగు సెంటర్‌లో ఉన్న అరుంధతీ ఎయిడెడ్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుక సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వ్యాపారవేత్త వెంకటేశ్వరరావు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నత చదువులకు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

ముత్తుకూరు : మండలంలోని తాళ్లపూడి, మామిడిపూడి సచివాలయ పరిధిలోని వలంటీర్లు సోమవారం సామూహిక రాజీనామాలు చేశారు. సచివాలయ ఉద్యోగికి తమ రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తున్నట్లు తెలిపారు.

సర్వేపల్లిలో తొమ్మిది నామినేషన్లు



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న పూజిత

వెంకటాచలం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సర్వేపల్లి నియోజకవర్గానికి సోమవారం 9 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు సెట్లు, ఆయన కుమార్తె పూజిత రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వో చిన ఓబులేసుకు అందజేశారు. అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పూల చంద్రశేఖర్, స్వతంత్ర అభ్యర్థులుగా తీగల భాస్కర్, పూల చంద్రశేఖర్, కోసూరు నారాయణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పినిశెట్టి శ్రీహరి ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

ఉపాధ్యాయినికి సన్మానం



మనుబోలు : త్వరలో పదవీ విరమణ చేయనున్న మనుబోలు జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని కొండా వెంకటరత్నమ్మను సోమవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విధి పట్ల అంకితభావం, క్రమశిక్షణ కలిగిన ఆమె శేషజీవితం ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డేవిడ్, కో–ఆప్షన్ మెంబర్ అనమాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తాచాటిన సర్కార్ విద్యార్థులు

పదో తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలవగా కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించారు. పలు మండలాల్లో ప్రైవేటు పాఠశాలలను తలదన్నేలా మండల స్థాయి టాపర్‌లుగా సర్కార్ విద్యార్థులు నిలిచి శభాష్ అనిపించుకుంటున్నారు. మొత్తం అన్ని మండలాల్లో బాలికలే పైచేయి సాధించడం విశేషం.



మండల టాపర్ వర్షిక(588)ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



సాత్విక(553)



నిహారిక (574)

మనుబోలు : మండలంలోని ఆరు ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి శేషాద్రి వాసు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన బాలికలు మండలంలో మొదటి మూడు స్థానాల్లో నిలవడం విశేషం. మనుబోలు బాలుర హైస్కూల్లో 103 మందికి గానూ 74(72 శాతం), బాలికల హైస్కూల్‌లో 28 మందికి 21 (75 శాతం), మడమనూరు హైస్కూల్లో 48 మందికి 38(79 శాతం), అక్కంపేట హైస్కూల్లో 14 మందికి 12(86 శాతం), వీరంపల్లి హైస్కూల్లో 36 మందికి 29(81 శాతం), బద్దెవోలు హైస్కూల్లో 32 మందికి 21 (66 శాతం) ఉత్తీర్ణత సాధించారు. శుశృత ప్రైవేటు పాఠశాలలో 13 మందికి 13 (100 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 261 మంది విద్యార్థులకు గాను 195 మంది (75 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మడమనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కటికాల వర్షిక 588 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించింది. అలాగే మనుబోలు హైస్కూల్ విద్యార్థిని నిహారిక 574 మార్కులతో రెండో స్థానంలో నిలవగా మడమనూరు హైస్కూల్ విద్యార్థిని సాయి సాత్విక 553 మార్కులతో మూడో స్థానంలో నిలిచింది.

85 శాతం ఉత్తీర్ణత

ఇందుకూరుపేట : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 85 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎస్వీ నాయక్ తెలిపారు. మొత్తం 11 పాఠశాలలకు సంబంధించి 368 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 314 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు. అత్యధికంగా ఇందుకూరుపేట బాలికోన్నత పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, అత్యల్పంగా మైపాడు ఆశ్రమ పాఠశాలలో 60 శాతం ఉత్తీర్ణత పొందినట్లు చెప్పారు. పల్లిపాడు ప్రభుత్వ పాఠశాలలో 38 విద్యార్థులకు 34 మంది ఉత్తీర్ణులవగా, ముదివర్తిపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 25 మందికి 20, గంగపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 37కి 26 మంది, మైపాడు ఆశ్రమ పాఠశాలలో పదికి ఆరుగురు, నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 80కి 64 మంది, కొమరిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 31కి 28 మంది, ఆదెమ్మసత్రం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 28కి 27 మంది, ఇందుకూరుపేట బాలికోన్నత పాఠశాలలో 20కి 20 మంది, ఎంకేఆర్ ఉన్నత పాఠశాల ఇందుకూరుపేటలో 23కి 22 మంది, కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 59కి 54 మంది, ఏపీటీడబ్ల్యూ ఆర్‌ఎస్(బాలురు) ఇందుకూరుపేటలో 17కి 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు.

మొదటి స్థానంలో ఉమేష్‌చంద్ర

ఎంకేఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.ఉమేష్‌చంద్ర 591 మార్కులతో మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి.హరిప్రియ 587 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

విద్యార్థుల ప్రతిభ

పొదలకూరు : మండలంలో టెన్త్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. పట్టణంలోని అమరావతి పాఠశాల విద్యార్థిని ఎస్.నాగేశ్వరి 588 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించింది. వరదాపురం శ్రీసాయినాథ్ స్కూల్ విద్యార్థి పి.జగన్ 586, డాన్‌బోస్కోకు చెందిన జి.మేఘనాచౌదరి 585, నాగార్జున స్కూల్‌లో కె.కల్యాణి 582, చైతన్య స్కూల్‌లో వి.లాస్యారెడ్డి 578, గాయత్రి స్కూల్‌లో కె.రియాకుమారి 574, విజేత స్కూల్‌లో బి.జ్యోతిరాదిత్యా 565 మార్కులు సాధించారు. మండలంలో టెన్త్ మార్కులు సాధించడంలో బాలికలదే పైచేయిగా నిలిచింది.

82.98 శాతం ఉత్తీర్ణత



సుదేష్(571)



హర్షిత(570)

వెంకటాచలం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వెంకటాచలం మండలంలో 82.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ఆశ్రమ గిరిజన, బీసీ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలలు ఉండగా, అందులో మొత్తం 617 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 512 మంది (82.98) ఉత్తీర్ణులయ్యారు. గొలగమూడిలోని బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎస్.సుస్మిత 584 మార్కులతో ప్రథమ స్థానంలో, పూడిపర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.సుదేష్ 571 మార్కులతో ద్వితీయ, జె.హర్షిత 570 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

విద్యార్థిని సత్తా



కోవూరు : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కోవూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థి టి.గాయత్రి 578 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. దీంతో హెచ్‌ఎం నరసింహమూర్తి అభినందించారు. స్థానిక సెయింట్ పాల్స్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థి వడ్డే సిరిచందన 590 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ పౌలిన్ అభినందించారు.

82.07 శాతం ఉత్తీర్ణత



కె.స్నేహిత(576)



హిమవర్ష(570)



జి.లిఖిత(562)

పొదలకూరు : టెన్త్ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గతేడాది ఫలితాల్లో వెనుకబడినా ఈ ఏడాది మొత్తంగా 82.07 శాతం ఉత్తీర్ణత సాధించి అగ్రగామిగా నిలిచారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రామం తోడేరు కాకాణి శేషమ్మ జెడ్పీహైస్కూల్ విద్యార్థిని వి.సుకృత 579 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలోనే టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన కె.నందుప్రియ 531, జి.తేజస్విని 501 మార్కులు సాధించారు. విరువూరు జెడ్పీహైస్కూల్‌లో ఎ.భాగ్యచరిత 569, పి.వెంకటవిజయకుమార్ 544, ఎం.మహాలక్ష్మి 529 మార్కులు సాధించారు. అమ్మవారిపాళెం జెడ్పీ హైస్కూల్‌లో ఎస్.పల్లవి 531, కె.నీలిమా 519, పి.సుధీర్ 515, ఇనుకుర్తి జెడ్పీహైస్కూల్‌కు చెందిన ఎం.సోనియా 576, ఎ.నందిని 524, బి.మౌనిక 523, నావూరు జెడ్పీహైస్కూల్ కటారి నవీన్ 417, జి.వెంకటనందిని 416, ఆర్.పూజిత 412, మహ్మదాపురం డీఎస్సార్ జెడ్పీ హైస్కూల్ అభినవ్‌తేజ 536, వెంకటదిలీప్‌కుమార్ 508, తిరుమల 506 మార్కులు సాధించారు. పొదలకూరు డీఎన్నార్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కె.స్నేహిత 576, బి.హిమవర్ష 570, జి.లిఖిత 562, డీఎన్నార్ జెడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో ఎం.వెంగబాబు 559, కె.కిరణ్ 542, మనోజ్ 539, తాటిపర్తి వైకేకే జెడ్పీహైస్కూల్‌లో పి.వెంకటమహి 573, బి.వెంకటపద్మశ్రీ 542, ఎస్‌కే అబ్దుల్ రవూఫ్ 528, మరుపూరు జెడ్పీహైస్కూల్ పి.సునంద 558, కె.ప్రవల్లిక 479, ఎన్.నవీన్‌కుమార్ 466, మొగళ్లూరు జెడ్పీహైస్కూల్‌లో అభిషా 544, టి.బిందుమాధవి, ఎం.శివజ్యోతిక 531, డి.సుమకీర్తన 525 సాధించారు. మొత్తంగా 474 మంది పరీక్షలు రాయగా 389 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మొత్తం 695 మంది పరీక్షలు రాయగా 603 మంది ఉత్తీర్ణత సాధించి 86.76 శాతం సాధించారు.



మండల టాపర్ సుకృత(579)ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థినుల ప్రతిభ



లాస్య(581)



గీతాంజలి(577)



షన్ను(575)

ముత్తుకూరు : టెన్త్ పరీక్ష ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు ప్రతిభ కనపరిచారు. అత్యధిక మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిలిచారు. ముత్తుకూరు జెడ్పీహైస్కూల్‌లో లాస్య 581, బ్రహ్మదేవం జెడ్పీహైస్కూల్‌లో వై.గీతాంజలి 577, ఇదే పాఠశాలకు చెందిన ఎస్‌కే షన్ను 575 మార్కులు సాధించారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

మండల టాపర్‌గా హేమశ్రీ



వై.హేమశ్రీ(584)

కొడవలూరు : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. నార్తురాజుపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వై.హేమశ్రీ 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, కొడవలూరు జెడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థి సీహెచ్.పెంచల కార్తీక్ 573 మార్కులు, రెడ్డిపాళెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పి.అమృత 570 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 276 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 179 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ జి.వసంతకుమారి తెలిపారు. 64.9 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

జనరంజక పాలన అందించాం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి కాకాణి

- ఓటుతో ఆశీర్వదించండి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు : పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందించారని, ప్రజలు ఓటుతో ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు, చిన్నచెరుకూరు గ్రామాల్లో మంత్రి కాకాణి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం సాగించారు. తొలుత మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు తీసి దీవించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. గ్రామస్థాయిలోనే సుపరిపాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. దీంతో పేదలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. గతంలో ఏ మాత్రం రాష్ట్రాభివృద్ధికి కృషి చేయని చంద్రబాబు ఇప్పుడు ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. అనైతిక పొత్తుతో ఎన్నికలకు వస్తున్న టీడీపీ–జనసేన, బీజేపీలను మట్టి కరిపించాలన్నారు.

చంద్రబాబును నమ్మితే నట్టేట మునిగినట్లే

చంద్రబాబు హామీలను నమ్మి ఓటేస్తే నట్టేట మునిగినట్లేనని మంత్రి కాకాణి అన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో అవినీతి, రాక్షస పాలన సాగిందన్నారు. 607 హామీలిచ్చి ఒక్కటీ నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నిలువునా దోచుకున్నాడన్నారు. ఇలాంటి నమ్మక ద్రోహికి మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నట్టేట ముంచేస్తాడన్నారు. నాలుగు దఫాలు సర్వేపల్లి ప్రజల తిరస్కారానికి గురై అడ్డదారిన మంత్రి పదవి పొందిన సోమిరెడ్డి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అనేక అవినీతి అక్రమాలతో రూ.వందల కోట్లు దోచేశాడన్నారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు.

కార్యక్రమంలో ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీపీ స్వర్ణలత, నాయకులు కోడూరు పురంధర్‌రెడ్డి, సన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోడూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆకుల మధు, వెడిచర్ల శ్రీనివాసులుగౌడ్, వేగూరు శ్రీనివాసులు, మాగుంట శివారెడ్డి, వేమారెడ్డి సుధీర్‌రెడ్డి, కొణతం శ్రీనివాసులు, పుట్టా భాస్కర్, మోచర్ల రమణయ్య, ముసలి పరంధామయ్య, కిశోర్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ప్రజలకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, ఇదే కొనసాగాలంటే పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని అలగానిపాడు, భద్రాచలం, పెద్దపాళెం, వెంకటరెడ్డిపాళెం, శంబునిపాళెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రసన్న సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అలగానిపాడు పంచాయతీకే డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.11.92 కోట్ల నగదు అందినట్లు వివరించారు. అదేవిధంగా పెద్దపాళెం పంచాయతీలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.17.30 కోట్లు అందినట్లు తెలియజేశారు. అంతేకాకుండా సైడ్ డ్రెయిన్ల కోసం అలగానిపాడుకు రూ.10 లక్షలు, అన్నారెడ్డి పాళేనికి రూ.10 లక్షలు, జల్‌జీవన్ మిషన్ కింద రూ.12 లక్షలు మంజూరు చేయించామని వివరించారు. నాడు–నేడు మొదటి విడత కింద ఎంపీపీ పాఠశాలకు రూ.29 లక్షలు, గ్రామ దేవత బంగారమ్మ తల్లి దేవస్థానం నిర్మాణానికి టీటీడీ ద్వారా రూ.26 లక్షలు ఇప్పించామని తెలియజేశారు. రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మాణంలో ఉన్నాయని తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం పెద్దపాళెం గ్రామాన్ని ఊటుకూరు నుంచి వేరు చేసి ప్రత్యేక పంచాయతీగా చేసినట్లు గుర్తు చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాజ్యసభ సభ్యుడిగా, టీటీడీ బోర్డు మెంబర్‌గా పదవులు అనుభవించి, నెల్లూరులో ఒక మైనారిటీ వ్యక్తికి సీటు ఇచ్చారని వైఎస్సార్‌సీపీకి వెన్నుపోటు పొడిచినట్లు తెలిపారు. అలాంటి వ్యక్తికి ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల ప్రసన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు గండవరపు వివేకానందరెడ్డి, రవి, జగన్‌మోహన్, జనార్దన్, గోవర్ధన్, శివ, మల్లి, బాబు, శ్యామ్సన్, బుజ్జమ్మ, శ్రీనివాసులు, పోలయ్య, రామయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ప్రసన్న

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



పొదలకూరు : శ్రీనివాసపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాసపురం వీధి, మారుతీనగర్, లింగంపల్లితోపు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు వేర్వేరుగా సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల పార్టీ కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎం.శేఖర్‌బాబు, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం.శివశంకర్, మూలి సతీష్‌రెడ్డి, సోమా భాస్కర్, రవికుమార్, దామిశెట్టి శ్రీనివాసులు, భారతమ్మ, మూర్తి, శ్రీనివాసులుగౌడ్, ఖాదర్, వాకాటి శివారెడ్డి, కండే వాసు, ప్రసాద్, గుర్రం భాస్కర్, ఎస్.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాన్నను మరోసారి గెలిపించండి

మనుబోలు : ఐదేళ్లుగా ప్రజలకు మంచి చేసిన నాన్న(కాకాణి)ను మరోసారి గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత కోరారు. మనుబోలులోని జగనన్న కాలనీ, సంగమేశ్వర కాలనీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లుగా కాకాణి చేసిన సేవలను వారికి వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. ఆమె వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, ఉప సర్పంచ్ కడవేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, గుంజి రమేష్, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, పెంచలయ్య, కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లాప్రోలు గ్రామంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని ఇస్కపాళెం గ్రామ పంచాయతీ పరిధి హరిజనవాడ, అరుంధతీయవాడ, గొల్లపాళెంలో సోమవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోడూరు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆదిశేషయ్య, శంకర్‌రెడ్డి, ప్రసాద్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : మారుతీనగర్‌లో..



మనుబోలు : ఎన్నికల ప్రచారంలో పూజిత



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఇస్కపాళెం పంచాయతీలో..

ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నేడు

ఇందుకూరుపేట : మండలంలోని డేవిస్‌పేట, గంగపట్నం గ్రామాల్లో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ సోమవారం ఇక ప్రకటనలో తెలిపారు. డేవిస్‌పేటలో ఉదయం 7 గంటలకు, గంగపట్నంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి హాజరు కానున్నారని చెప్పారు.

నేడు తిక్కవరప్పాడులో మంత్రి కాకాణి ప్రచారం

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం తిక్కవరప్పాడులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు తిక్కవరప్పాడు, అనంతరం జోసఫ్‌పేట, పుంజులూరుపాడు, మధ్యాహ్నం నుంచి గుడ్లూరువారిపాళెం, తిరుమలమ్మపాళెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

టీబీపై అవగాహన పెంచాలి

- అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి

కొడవలూరు : టీబీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి సూచించారు. మండలంలోని యల్లాయపాళెం పీహెచ్‌సీ, రామాపురం హెల్త్ క్లినిక్‌లను సోమవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ టీబీని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా తక్కువ వ్యవధిలోనే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. అన్నిరకాల వైద్య సేవలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నందున ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారిణి కావ్య, పీహెచ్‌ఎన్ విజయ, హెచ్‌ఎస్‌లు రజియ, సురేంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ రజిత, ఏఎన్‌ఎంలు సుకన్య, మహేశ్వరి, సుమతి పాల్గొన్నారు.



కొడవలూరు : పీహెచ్‌సీ సిబ్బందితో మాట్లాడుతున్న ఖాదర్‌వలి

ఆకస్మిక తనిఖీ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని జొన్నవాడ పీహెచ్‌సీని అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. హాస్పిటల్‌లో రోగులకు అందించాల్సిన సేవలపై సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.